




# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper


ప్రచురణ:, తెలంగాణ | సంపుటి : 03 | సంచిక 319 | ఎడిటర్ : జి.రాజేష్ | సోమవారం 12 జనవరి 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00

## సమ్మక్క సారలమ్మ జాతర
# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

- ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం.
- జాతర కోసం 251 కోట్లు వేచిస్తున్నాం.
- 15 కల్లా జాతర పనులు పూర్తి
- మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.



ములుగు

సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మిగతా 2లో..





## నిజామాబాద్ ప్రగతి పథంలో
# మరో ముందడుగు

- రూ.60 కోట్లతో 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాదు

నిజామాబాద్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ మరో కీలక ముందడుగు వేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# మేడారం పునర్ నిర్మాణం..
## సీతక్క సంకల్ప బలం, ప్రభుత్వ తోడ్పాటు ఫలితం



మేడారం

ఒకప్పుడు అడవుల్లో దాగి ఉన్న ఓ ఆదివాసీ జాతర మేడారం ఈ రోజు ప్రపంచం చూసే మహా ఆధ్యాత్మిక సాంస్కృతిక ఉత్సవంగా మారింది . ఈ మార్పు యాదృచ్ఛికం కాదు. ఇది మంత్రి సీతక్క సంకల్పానికి, తెలంగాణ ప్రభుత్వ అంకితభావానికి సజీవ సాక్షం. ప్రతి రెండేళ్లకోసారి కోట్లాది భక్తులు వచ్చే మేడారం, గతంలో మౌలిక సదుపాయాల లేమితో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. రోడ్లు లేవు, నీరు లేదు, పారిశుధ్యం లేదు, వైద్యం లేదూ కానీ ఈసారి దృశ్యం పూర్తిగా మారిపోయింది. దీని వెనక తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు, రాష్ట్ర మంత్రి సీతక్క సంకల్పం ఉంది. దీంతో మేడారం పునర్నిర్మాణం ఒక సంస్కృతి పునరుజ్జీవనం గా నిలుస్తోంది. మేడారం అనేది ఒక జాతర మాత్రమే కాదు. అది ఆదివాసీ జీవన విధానానికి ప్రతీక, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిరూపం. అలాంటి మహోన్నత సంప్రదాయానికి గతంలో నిర్లక్ష్యం వెంటాడింది. ఈ పరిస్థితుల్లో మేడారాన్ని మళ్లీ మిగతా 2లో..

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చెస్తే
# సహించేది లేదు

- అణాపైసాతో సహా వసూలు చేస్తాం
- ధరణి లోని లొసుగులతో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు
- రాష్ట్రవ్యాప్తంగా ఆడిటింగ్ నిర్వహిస్తాం
- భూభారతి పోర్టల్ లో అక్రమాలకు కళ్లెం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన మంత్రి పొంగులేటి రాష్ట్రంలోని జనగాం తదితర ప్రాంతాల్లో బయటపడిన స్టాంప్ డ్యూటీ సొమ్ము చెల్లింపుల్లో అక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై ఆడిట్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీలలో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3000 లోపాలు రంగారెడ్డి ,యాదాద్రి జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని తప్పకుండా రికవరీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన ఆడిటింగ్. లో భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్మును పక్కదారి మిగతా 2లో..



## తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదు... అసలు ఫైట్ మాతోనే

- తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తి కాదన్న కేటీఆర్
- అసలు రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యేనని ఉద్ఘాటన
- కాంగ్రెస్ 24 నెలల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కేవలం గాలివాటమేనని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని ధీమా

మిగతా 2లో..

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్...
# తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

- పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో తెలంగాణ పిటిషన్
- రేపు విచారణ నేపథ్యంలో న్యాయ బృందంతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష
- వృథగా పోయే గోదావరి నీటిని వాడుకోవడమే లక్ష్యమని ఏపీ వాదన
- ఇది ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధమంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం
- అన్ని అనుమతుల తర్వాతే ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేసిన ఏపీ

అమరావతి

పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం (జనవరి 12న) విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని,



ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని మిగతా 2లో..

## పవనన్న తపన
# అద్భుతం

- డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు
- జపనీస్ కత్తిసాము 'కెంజుట్సు'లో పవన్ అధికారిక ప్రవేశం
- ఎంత ఎదిగినా నేర్చుకోవాలనే పవన్ తపన స్ఫూర్తిదాయకమన్న లోకేశ్
- పవన్ కల్యాణ్ నేటి తరానికి ఆదర్శమని కొనియాడిన మంత్రి




మిగతా 2లో..



## నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

- విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై కీలక సమీక్ష
- రెవెన్యూ శాఖ సేవలు, ఆస్తుల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం
- వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు
- సమావేశం అనంతరం సంక్రాంతికి నారావారిపల్లెకు సీఎం

అమరావతి

రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మిగతా 2లో..

# సంబరంగా కంబాల సంక్రాంతి సంబరాలు ..

- గోకవరం సీఎండీ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు..
- సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన కంబాల శ్రీనివాసరావు, దంపతులు...
- రాష్ట్ర ప్రజలకు కంబాల సంక్రాతి శుభాకాంక్షలు...





**ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, జనవరి 11..**

గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్లో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాంప్రదాయ పంచెకట్టుతో సతీసామెతంగా కంబాల శ్రీనివాసరావు సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంటలు, గంగిరెద్దులకు సారేను సమర్పించడం, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, చిన్నారులకు భోగి పళ్ళు, ధన్యగారాలు, గడ్డివాములు, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, ముగ్గులు, కబడ్డీ, పోటీలు, గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో సంబరాలు కనుల పండుగా జరిగాయి. సీఎండీ ప్రాంగణాన్ని చక్కటి పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు తీర్చిదిద్దారు. గోకవరంతో, పాటు రంపచోడవరం, రాజానగరం చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి తరలివచ్చారు. పలు పాఠశాల విద్యార్థులు చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, నృత్య, డాన్సులు అందరిని అక్కటుకున్నాయి. భరతనాట్యం విద్యార్థులకు కంబాల శ్రీనివాసరావు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. వచ్చే ఏడాది కూడా మరింత ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. మనం జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలన్నారు. తెలుగు సంప్రదాయానికి ప్రతిక సంక్రాంతి పండుగ అన్నారు. అనంతరం ముగ్గుల పోటిల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. మొదటి విజేతక ఫుల్లీ ఆటోమేటెడ్ వాషింగ్ మెషిన్, రెండోవ విజేతకు గ్రైండర్, మూడవ విజేతకు మిక్సర్ అందజేశారు. అలాగే పది మందికి కన్సలేషన్ ప్రైస్ కింద ఒక్కొక్కరికి మిక్సిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, శ్రేయాభిలాషులు, అభిమానులు, ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు...



## సంక్రాంతి సంబరాలతో లోగిళ్లు శోభిల్లాలి

### ...శోభారాణి జూలకంటి

**ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి11:**

సంక్రాంతి సంబరాలతో ప్రతిఒక్కరి లోగిళ్లు శోభిల్లాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి జూలకంటి ఆకాంక్షించారు.ఆదివారం పట్టణంలో జనసేన ఆధ్వర్యంలో 26 వ వార్డు నందు,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 15వ వార్డు నందు జరిగిన సంక్రాంతి సంబరాల్లో శోభారాణి,యువ నాయకులు గౌతమ్ రెడ్డి,అక్కిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రంగవల్లుల పోటీల్లో ముగ్గులను తీర్చి,విజేతలుగా నిలిచిన మహిళమణులకు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను ఉద్దేశించి గౌతమ్, అక్కిరెడ్డి ప్రసంగించి, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై ఎమ్మెల్యే అఖిలప్రియ మెరుపు దాడి..

### ఐదు కంటెయినర్ల సీజ్

**చాగలమర్రి టోల్‌ప్లాజా వద్ద అర్ధరాత్రి కంటెయినర్లను అడ్డుకున్న ఎమ్మెల్యే**
**ఒక్కో కంటెయినర్‌లో నిబంధనలకు విరుద్ధంగా 40–50 పశువుల తరలింపు**
**తెలంగాణ నుంచి కడపకు తరలిస్తుండగా పట్టుకున్న వైనం**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సమీపంలోని 40వ జాతీయ రహదారి మీదుగా జరుగుతున్న పశువుల అక్రమ రవాణాను స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అడ్డుకున్నారు. పశువుల అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో శనివారం అర్ధరాత్రి దాటాక టీడీపీ నాయకుడు భూమా విఖ్యాత్‌రెడ్డితో కలిసి చాగలమర్రి టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు.ఆ సమయంలో పశువులతో వెళ్తున్న ఐదు కంటెయినర్లను గుర్తించి నిలిపివేశారు. వెంటనే ఆళ్లగడ్డ పోలీసులకు సమాచారం అందించగా.. డీఎస్పీ ప్రమోద్‌కుమార్, ఎస్సై వరప్రసాద్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిబంధనల ప్రకారం ఒక్కో వాహనంలో పరిమిత సంఖ్యలో పశువులు ఉండాల్సి ఉండగా, ఒక్కో కంటెయినర్‌లో 40 నుంచి 50 పశువులను కుక్కి తరలిస్తున్నట్లు గుర్తించారు.పోలీసులు ఆ ఐదు వాహనాలను గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రక్షించిన పశువులను నందికొట్కూరులోని గోశాలకు పంపించారు. ఈ పశువులను తెలంగాణలోని పెబ్బేరు నుంచి కడపకు తరలిస్తున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుక



**...గర్జించిన వడ్డెర నాయకులు**
**...మాచర్లలో ఓబన్న జయంతి వేడుకల కోలాహలం**
**...బత్తుల బాబురావు (వకీల్ సాబ్)**

**ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 11:**

వడ్డెర కుల ఆత్మగౌరవానికి చిరునామాగా నిలిచిన పోరాట యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మాచర్ల పట్టణంలో పండుగ వాతావరణంలో జరిగాయి.ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు(వకీల్ సాబ్ )నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలు కుల బాంధవుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

### హోరెత్తిన ర్యాలీ.. అంబరాన్నంటిన సంబరాలు,నినాదాలు

ఆదివారం 13వ వార్డులోని ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు(వకీల్ సాబ్)నివాసం వద్ద సందడి మొదలైంది. అక్కడి నుంచి వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ పట్టణ పురవీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వడ్డే ఓబన్న అమర్ రహే అంటూ యువత చేసిన నినాదాలు అంబరాన్నంటాయి.అనంతరం సెంటర్ లోని ఓబన్న విగ్రహానికి బత్తుల బాబురావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### ఐక్యతతోనే ప్రగతి: బత్తుల బాబురావు(వకీల్ సాబ్)

ఈ సందర్భంగా జరిగిన సభలో బత్తుల బాబురావు ప్రసంగం ఆలోచింపజేసేలా సాగింది....ఆయన మాట్లాడుతూ, "వడ్డెరల ఆత్మగౌరవాన్ని



కాపాడిన మహనీయుడు ఓబన్న.ఆయన వారసులుగా మనమంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.


### ప్రధానంగా ఆయన మూడు అంశాలపై గళమెత్తారు:

సామాజిక ఐక్యత: మనమంతా ఒకే తాటిపై ఉన్నప్పుడే మన హక్కులను సాధించుకోగలమని,అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.
అక్షరాయుధం:ఆర్థిక వెనుకబాటుతనం పోవాలంటే పిల్లలను చదివించాలని, విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు.
రాజకీయ బలం:వడ్డెర కులస్తులు సామాజికంగా,ఆర్థికంగా బలపడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు,మహిళలు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య,ఉప్పు లక్ష్మీనారాయణ,మంజుల అంకయ్య,ఓర్సు క్రాంతి కుమార్,చల్లా రాజారత్నం, గుంజా కృష్ణ,ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్, బత్తుల భవాని ప్రసాద్,బత్తుల శివ,కొమెర శ్రీను, రమణయ్య, తదితరులు వడ్డెర కుల నాయకులు, వడ్డెర కుల సోదరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం

**...వేల కోట్లతో అగ్రపథంలో వ్యవసాయ రంగం**

**...ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి**



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి11:

కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యపడుతోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆకాంక్షించారు. ఆదివారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టదారు పాసు పుస్తకాల పంపిణీ చేసే కార్యక్రమంలో ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని,రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా ముద్ర వేసుకుటుందన్నారు. రైతాంగానికి కేటాయిస్తున్న నిధులు.. అందిస్తున్న సంక్షేమమే ఇందుకు నిదర్శనమని అన్నారు. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రైతుకు వెన్నుదన్నుగా నిలిచే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. భూ సర్వేలో ఇంకా లోపాలు ఉంటే రెవిన్యూ అధికారులను సంప్రదించి, సరిచేసుకోవాలని కోరారు.

## వేల కోట్లతో అగ్రపథంలో వ్యవసాయ రంగం

రైతును ఉన్నత పథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో వేల కోట్లు నిధులు వ్యవసాయ రంగానికి కేటాయిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. గత వైసీపీ ప్రభుత్వం పార్టీ ప్రచారం కోసం పట్టాదారు పాసుపుస్తకాలను వాడుకుంటే.. నేడు ముఖ్యమంత్రి నేతృత్వంలో చంద్రబాబు రాజముద్రతో పాసుపుస్తకాలను అందజేస్తున్నారని చెప్పారు.విత్తనం నుంచి పంట గిట్టుబాటు వరకు అన్నీ రకాల జాగ్రత్తలు తీసు కుంటూ రైతుకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలు స్తోందని వివరించారు.జగన్ రెడ్డి రాక్షస పాల నలో రాష్ట్రంలోని అన్నీ వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని..నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షిరిడీలో మంత్రి నారా లోకేశ్ కు ఘనస్వాగతం...

**సతీసమేతంగా షిరిడీకి చేరుకున్న మంత్రి నారా లోకేశ్**

**సోమవారం ఉదయం కాకడ హారతిలో పాల్గొననున్న లోకేశ్ దంపతులు**

**మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

**లోకేశ్ వెంట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్, తన అర్ధాంగి బ్రహ్మణితో కలిసి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం షిరిడీ చేరుకున్నారు. షిరిడీ సాయినాథుని దర్శించుకునేందుకు వచ్చిన లోకేశ్ దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.సోమవారం ఉదయం జరిగే కాకడ హారతి సేవలో లోకేశ్, బ్రహ్మణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. షిరిడీ విమానాశ్రయంలో మంత్రికి కోపర్‌గావ్ ఎమ్మెల్యే, సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ మాజీ ఛైర్మన్ అశుతోష్ ఆకాశరావు కాలే, ఇతర అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో మంత్రి లోకేశ్ వెంట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా ఉన్నారు.







# సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్‌లోని చర్లపల్లి - అనకాపల్లి మధ్య కొత్త సర్వీసులు**

**ఇప్పటికే 170కి పైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ**

**సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**సికింద్రాబాద్‌లో తాత్కాలికంగా పార్కింగ్ నిలిపివేత**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి మధ్య మూడు కొత్త ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఆదివారం వెల్లడించింది.రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి-చర్లపల్లి ప్రత్యేక రైలు జనవరి 18న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07477 చర్లపల్లి-అనకాపల్లి సర్వీసు జనవరి 19న అర్ధరాత్రి 12:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు అనకాపల్లికి చేరుకుంటుంది. ఇక మూడో రైలు (07478) జనవరి 19న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30కి చర్లపల్లికి వస్తుంది.ఇప్పటికే సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 4, హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రకటించింది. మొత్తం మీద విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, నరసాపురం వంటి ఏపీలోని కీలక ప్రాంతాలకు 170కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరో 130 ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తాయి.సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్లలో రైల్వే శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. దీంతో అదనపు టీటీఈలు, ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు పనిచేసే సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనుల కారణంగా పార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు ఉన్న బోయిగూడ ప్రవేశ ద్వారం వద్ద యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్‌ను తాత్కాలికంగా ఎత్తివేసినట్లు అధికారులు తెలిపారు.

# రేపు చిరు సినిమా రిలీజ్... అంబటి రాంబాబు స్పందన

**చిరంజీవి కొత్త సినిమాకు అంబటి రాంబాబు శుభాకాంక్షలు**

**తన అభిమాన నటుడు చిరంజీవి అని వ్యాఖ్య**

**'మన శంకర వరప్రసాద్ గారు' సూపర్ హిట్ కావాలని ఆకాంక్ష**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అంబటి పోస్ట్**

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మెగాస్టార్ చిరంజీవి కొత్త సినిమాకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి ప్రధాన పాత్రలో మన శంకర వరప్రసాద్ గారు చిత్రం రేపు (జనవరి 12) రిలీజ్ అవుతోంది. ఈ సినిమా విజయం సాధించాలని అంబటి రాంబాబు కోరుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అంబటి రాంబాబు ఇవాళ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్‌'లో ఒక పోస్ట్ చేశారు. "నా అభిమాన నటుడు చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సూపర్ డూపర్ హిట్ అవ్వాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. చిరంజీవితో గతంలో దిగిన ఒక ఫొటోను కూడా ఆయన ఈ పోస్టుకు జతచేశారు.

కాగా, మన శంకర వరప్రసాద్ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. అపజయం ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్షన్ లో వస్తుండడం, చిరంజీవి తనదైన కామెడీ, యాక్షన్ టచ్ ను ఇవ్వడం, తొలిసారిగా చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కాంబో తెరపై కనిపించనుండడం వంటి అంశాలతో ఈ సినిమాపై ఆడియన్స్ లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఇందులో చిరంజీవి సరసన నయనతార జంటగా నటించింది.

# తమిళనాట కొత్త రాజకీయం?



ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ కొత్త పొత్తులు కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో ఇప్పటిదాకా కలిసున్న పార్టీలు దూరమయ్యే అవకాశాలున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. తమిళనాడులో అధికార డీఎంకేకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే, రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పని చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం కాంగ్రెస్ ప్రతిపాదనే అని తెలుస్తోంది. సీట్ల షేరింగ్ తోపాటు, అధికారంలో కూడా భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనికి డీఎంకే అంగీకరించలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్-డీఎంకే పొత్తు ఉండకపోవచ్చని తమిళనాడు మంత్రి పెరియసామి తెలిపారు. అధికారాన్ని పంచుకునేందుకు తమ పార్టీ అధినేత, సీఎం స్టాలిన్ సిద్ధంగా లేరని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత మాణిక్కం ఠాగూర్ తమకు అధికారంలో వాటా కావాలని అడిగినా ఇందుకు డీఎంకే సానుకూలంగా స్పందించలేదు. పైగా తమిళనాడులో 1967 నుంచి ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ఒంటరిగానే గెలిచాయని పెరియసామి అన్నారు. 2006లో డీఎంకే.. ఇతర పార్టీల మద్దతుతో అధికారం చేపట్టినప్పటికీ.. ఇతర పార్టీల నేతలకు మంత్రివర్గంలో చోటు మాత్రం కల్పించలేదు. తమిళనాడుకు సంబంధించి మద్రాస్ రాష్ట్రంగా ఉన్న సమయంలో, 1952-57 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయితే, మెజారిటీ లేని కారణంగా అప్పుడు మాత్రమే నాన్ కాంగ్రెస్ నేతలకు మంత్రి పదవులు దక్కి, ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు. మిగతా ఎప్పుడూ తమిళనాడులో ఇతర పార్టీలు ప్రభుత్వంలో ఉన్నా.. మంత్రివర్గంలో చోటు మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో రెండు పార్టీలు కలిసి పోటీచేసినా సరే.. కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఇవ్వడానికి డీఎంకే సిద్ధంగా లేదు. మరోవైపు.. నటుడు విజయ్ స్థాపించిన టీవీకేతో కాంగ్రెస్ పార్టీ పొత్తుకు ప్రయత్నిస్తోందనే ప్రచారం జరుగుతోంది. వచ్చే మార్చి-ఏప్రిల్ లో తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

# ప్రమాదంలో కేరళ భద్రత



తిరువనంతపురం: కేరళలో శాంతి భద్రత పైకి సాధారణంగా కన్పిస్తున్నా లోపల అనేక ముప్పులు క్రమేపీ పెరుగుతున్నాయని హోం మంత్రి అమిత్ షా అన్నారు. భవిష్యత్తులో ఇవి ప్రమాదకరంగా మారనున్నాయని హెచ్చరించారు. మలయాళ పత్రిక కేరళ కౌముది ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. "పీఎఫ్ఐ, జమాతె ఇస్లామీ, ఎస్‌డీపీఐ వంటి రాజకీయ పార్టీలు కేరళను సురక్షితంగా ఉండనిస్తాయా? ఇటువంటి బెదదలను ముందుగానే గుర్తించి, తొలగించడం బాధ్యత కలిగిన ప్రభుత్వం చేయాల్సిన పని' అని అన్నారు. పీఎఫ్ఐ కేడర్ మొత్తాన్నీ కటకటాల్లోకి నెట్టేసి, దేశాన్ని తాము సురక్షితంగా ఉంచామని చెప్పారు. తెరవెనుక ఉన్న ముప్పులను తొలగించినప్పుడే కేరళ సురక్షితంగా ఉండగలదని అమిత్ షా అన్నారు. బీజేపీ వల్లనే అది సాధ్యమని చెప్పారు.

**పద్మనాభుని సన్నిధిలో పూజలు**

కేరళలో ఒక్క రోజు పర్యటనకు గాను శనివారం రాత్రి తిరువనంతపురం చేరుకున్న అమిత్ షా ఆదివారం ఉదయమే అనంత పద్మనాభుని ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ ధోవతి, సిల్కు శాలువాతో వచ్చిన అమిత్ షాకు ట్రావెన్‌కోర్ రాచ కుటుంబ సభ్యుడు ఆదిత్య వర్మ, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అమిత్ షాకు ఆలయ అధికారులు పద్మనాభస్వామికి అంకితమిచ్చే సంప్రదాయ విల్లును బహూకరించారు. .

**కేరళ, బెంగాల్‌లలో ఒకేసారి ఎన్నికలు**

అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా నూతనంగా ఎన్నికైన తిరువనంతపురం బీజేపీ కౌన్సిలర్ల సమావేశంలో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే కేరళలోనూ ఎన్నికలు జరుగుతాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శబరిమల ఆలయంలో బంగారు తరుగు కేసుపై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయించాలని హోంమంత్రి అమిత్ షా డిమాండ్ చేశారు. అసలైన దోషులను కాపాడేందుకు అధికార ఎల్డీఎఫ్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆలయ ఆస్తులనే కాపాడలేని వారు ప్రజల విశ్వాసాలను ఎలా పరిరక్షించగలరంటూ ప్రశ్నించారు.

## ఠాక్రేలు తలుచుకుంటే ముంబై పరిస్థితి అదే?: సంజయ్ రౌత్



బృహత్ ముంబై కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శివసేన (ఠాక్రే) ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబైలో ఠాక్రే కుటుంబానికి ఎదురులేదన్నారు. ప్రస్తుతం మరాఠీల గౌరవం కోసమే ఠాక్రే సోదరిలిద్దరూ కలిసి ప్రచారానికి వచ్చారన్నారు. మహానగరంలో శివసేన పట్టు ఇప్పటికీ సడలేదని ఠాక్రేలు తలుచుకుంటే 10 నిమిషాల్లో ముంబైనగరం మూసివేయగలరని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతేడాది మహారాష్ట్ర రాజకీయాలలో కీలక పరిమాణం చోటుచేసుకుంది. కుటుంబ విభేదాలతో విడిపోయిన ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలిద్దరూ 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత తిరిగి కలిశారు. అనంతరం ముంబై మహానగర పాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో శివసేన (ఠాక్రే), మహారాష్ట్ర నవనిర్మాణ సేన రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. దీంతో మహారాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా టర్న్ తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ముంబై నగరంలో ఠాక్రేలు ఎప్పుడు ఓడిపోలేదు. వారు తలుచుకుంటే ముంబైని 10 నిమిషాల్లో స్తంభింపచేయగలరు. ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలిద్దరూ అన్నదమ్ములూ వారు మళ్లీ కలవడం అదృష్టం" అన్నారు. వారిద్దరి మధ్య విబేధాలున్నప్పటికీ దేశం కోసం ఏకమయ్యారని తెలిపారు. "ఠాక్రేలు అంటే ఒక బ్రాండ్ వారు ఉంటేనే మరాఠాల గౌరవం బ్రతికుంటుంది. ఉద్ధవ్, రాజే ఒకరే, మేయర్ మనవారే" అని రౌత్ అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తోసిపుచ్చారు. "ఒకవేళ బాల్‌ఠాక్రే బతికి ఉంటే ఇది సాధ్యమయ్యేది.కానీ వీరివల్ల కాదు ఏక్ నాథ్ శిండేని ముంబైలో అడుగుపెట్టనివ్వమన్నారు. కానీ 50మంది ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేశారు" అని ఠాక్రే సోదరులను ఫడ్నవీస్ దుయ్యబట్టారు.

## ఔరా "ఇంటర్నెట్ నాకు తెలియదు": అజిత్ దోవల్



అజిత్ దోవల్ ఇండియన్ జేమ్స్ బాండ్‌గా పిలుచుకునే ఈ ఆఫీసర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత గూఢచారిగా ఎన్నో సీక్రెట్ మిషన్లలో పాల్గొని దేశ భద్రతలో కీలక పాత్ర పోషించారు. తాజాగా ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇంతవరకూ ఇంటర్నెట్ వాడడం లేదని, మొబైల్‌కు సైతం చాలావరకూ దూరంగా ఉంటానని తెలిపారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మాతృభూమి రక్షణ కోసం అనునిత్యం తపించే ఈ ఆఫీసర్ దేశం కోసం ఎన్నో రిస్కీ ఆపరేషన్‌లు చేశారు. 1980 దశకంలో పాకిస్థాన్‌లో ఏడేళ్లపాటు ముస్లిం వ్యాపారిగా, బిచ్చగాడిగా నటిస్తూ భారత్‌కు ఎంతో కీలక సమాచారాన్ని చేరవేశారు. అంతేకాకుండా అమృత్ సర్ గోల్డెన్ టెంపుల్‌లో నక్కిన మిలిటెంట్లను బయటకి తీసేందుకు అండర్ కవర్ ఏజెంట్‌గా పనిచేశారు. ఇలా భారత్ కోసం ఆయన ప్రాణాలు తెగించి చేసిన ఆపరేషన్‌లు అనేకం. అందుకే ఆయనను అందరూ ఇండియన్ జేమ్స్‌బాండ్ అని పిలుచుకుంటారు. అయితే శనివారం ఢిల్లీ భరత మండపంలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్-2026- కార్యక్రమం జరిగింది. అందులో అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ" నేను అసలు ఇంటర్నెట్ వినియోగించను. ఇది నిజం అంతేకాకుండా మొబైల్ ఫోన్ అసలు వాడను. కేవలం విదేశాల్లో ఉన్నప్పుడు మా కుటుంబసభ్యులతో మాట్లాడడానికి తప్ప దానిని వినియోగించను. నాపని అంతా అలానే సాగుతుంది" అని అజిత్ దోవల్ అన్నారు. 1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన అజిత్ దోవల్ 1968లో ఐపీఎస్ సాధించి కేరళ క్యాడర్‌కు ఎంపికయ్యారు. కాందహార్ ఫ్లైట్ హైజాక్ సమయంలో భారత్ తరపున చర్చలలో పాల్గొన్నారు. అంతేకాకుండా అత్యంత చిన్న వయసులో కీర్తి చక్ర అవార్డుకు ఎంపికయిన పోలీసు ఆఫీసర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. అజిత్ దోవల్ ఇంటిలిజెన్స్, ఇంటర్నల్ సెక్యూరిటీ, కౌంటర్ టెర్రరిజం విభాగాల్లో దశాబ్దాల కాలం పాటు భారత్‌కు సేవలందించారు

## 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్‌ఎల్వీ-సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జనవరి 12వ తేదీ ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు సంబంధించిన 22.5 గంటల కౌంట్‌డౌన్ ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు మొదలైంది. 'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్' రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్‌ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రయోగంపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## భారత్‌పై దాడులకు వేలమంది బాంబర్లు సిద్ధం



నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీవవీ) చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆదివారం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. "వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుంది" అని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా 'షహాదత్' (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది. అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై దాడులతో సహా పలు భారీ ఉగ్రవాద ఘటనలకు ఇతడే ప్రధాన సూత్రధారి. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల చేతిలో భారీగా నష్టపోయిన తన సంస్థకు మళ్లీ ఊపు తేవడానికే అజహర్ ఈ బెదిరింపులకు దిగి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ప్రచారం కోసం చేస్తున్న ఓ ఉత్తుత్తి బెదిరింపుగానే వారు అభివర్ణిస్తున్నారు.

## పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ




సంక్రాంతి పండుగకు పట్నం వాసులు పల్లెబాట పట్టారు. వరుస సెలవుల నేపథ్యంలో సొంతూర్లకు వెళుతున్నారు. దీంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ నెలకొంది. నిన్న ఒక్కరోజే సిటీ నుంచి ఏపీకి 60 వేల వాహనాలు వెళ్లాయని టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఈ రోజు ఆదివారం కావడంతో మరింత ఎక్కువ రద్దీ నెలకొందని చెప్పారు. మరోవైపు రోడ్డు నిర్మాణ పనులతో ఏపీలోని నందిగామ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ అయింది. సొంత వాహనాలలో జనం రోడ్డెక్కడంతో హైదరాబాద్- విజయవాడ రహదారిపై భారీ రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. రద్దీ కారణంగా ఏపీ వైపు వెళ్లే వాహనాల కోసం ఎక్కువ టోల్‌బూత్‌లు తెరిచారు.

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ(79) ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని సర్ గంగారామ్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యారు. ఛాతీలో ఏర్పడిన ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో వారం క్రితం ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. సోనియా గాంధీ పూర్తి స్థాయిలో కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇంటివద్దే వైద్య చికిత్సలు కొనసాగించాలని ఆమెకు సూచించామని ఓ అధికారి తెలిపారు.



# పవన్ కల్యాణ్‌కు అంతర్జాతీయ గౌరవం..తొలి తెలుగు వ్యక్తిగా అరుదైన ఘనత



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కల్యాణ్‌కు అంతర్జాతీయ గౌరవం దక్కింది. జపాన్ సంప్రదాయ యుద్ధ కళల్లో అత్యంత గౌరవనీయులైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సైన్సె' లోని ' టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ ' కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది ఈ ఘనతను సాధించారు. కరాటే, యుద్ధకళల్లో శిక్షణ పొందడంతో పాటు జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపలై అధ్యయనం చేసి వాటిని పవన్ కల్యాణ్ అనుసరించారు. ఈ సందర్భంగా ఆయన నటించిన పలు సినిమాల్లోనూ వాటిని ప్రదర్శించారు.

# చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి బోల్డ్ నిర్ణయాల వరకు.. తేజస్వి మదివాడ చెప్పిన జీవిత పాఠాలు

చిన్న వయసులోనే సినిమాల్లో అడుగుపెట్టి, క్రమంగా హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తేజస్వి మదివాడ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, హార్ట్ అటాక్, పండగ చేస్కో వంటి విజయవంతమైన సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించిన ఆమె, ఆ తర్వాత కేరింత, ఐస్ క్రీమ్ లాంటి చిత్రాలతో హీరోయిన్‌గా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఐస్ క్రీమ్ సినిమాలో ఆమె చేసిన డిఫరెంట్ రోల్ అప్పట్లో పెద్ద చర్చకే దారి తీసింది.కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌లు, టాక్ షోలతో బిజీగా కనిపించిన తేజస్వి ఇటీవల పెద్దగా తెరపై కనిపించకపోయినా, ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనుభవాలను చాలా ఓపెన్‌గా పంచుకుంది. 33 ఏళ్ల వయసులోనూ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టానని, జిమ్‌లో కష్టపడి తనను తాను మార్చుకున్నానని తేజస్వి చెప్పింది. విదేశీ ట్రిప్స్‌లో బికినీ ఫోటోషూట్లు చేయడం, కిస్సింగ్ సన్నివేశాల్లో నటించడం వంటి విషయాలు తన ప్రొఫెషన్‌లో భాగమే తప్ప వ్యక్తిగతంగా వేరే అర్థం లేదని స్పష్టం చేసింది.



# కపుల్ ఫ్రెండ్లీ.. రొమాంటిక్ ఫీల్‌తో సంతోష్ శోభన్,

మానస వారణాసి నాలో నేను వీడియో సాంగ్ జశీబజూశ్రీవ భీతీఅవఅస్రీఎ ఎ 'కపుల్ ఫ్రెండ్లీ'.మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇటీవలే ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ నాలో నేను వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్, మానస వారణాసి కాంబోలో వస్తున్న మూవీ 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నాడు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతుంది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇటీవలే ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ నాలో నేను వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. వర్షంలో తడిసి ఇంటికి వచ్చిన సంతోష్ శోభన్, మానస వారణాసి మధ్య సాగే సన్నివేశాల నేపథ్యంలో రొమాంటిక్ ఫీల్‌తో ఈ పాట ఉండబోతున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి. ఈ పాటను సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాయగా.. సంజిత్ హెగ్డే పాడాడు. కపుల్ ఫ్రెండ్లీ మూవీకి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కఅబశ్రీశ్రీ-ష్టాలఅబశ్రీశ్రీ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తఅబశ్రీశ్రీర్వాత ఎలా ప్రేమలో పఅబశ్రీశ్రీడఅబశ్రీశ్రీతారు..? ఆ తఅబశ్రీశ్రీర్వాత ఏం జఅబశ్రీశ్రీరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్.

# ఫేక్ రివ్యూలపై టాలీవుడ్ ఉక్కుపాదం

**'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో కొత్త శకానికి నాంది!**



తెలుగు చిత్ర పరిశ్రమ డిజిటల్ మానిప్యులేషన్‌కు వ్యతిరేకంగా చారిత్రాత్మక పోరాటానికి సిద్ధమైంది. బాట్లు, ఫేక్ అకౌంట్ల ద్వారా సినిమాలపై కావాలని నెగటివ్ రేటింగ్‌లు ఇచ్చి, ఫలితాలను ప్రభావితం చేసే 'డౌన్ రేటింగ్ణ సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకు పరిశ్రమ పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ కాంబోలో వస్తున్న భారీ మల్టీస్టారర్ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో ఈ సరికొత్త నియంత్రణ విధానం అమలులోకి రానుంది.

## కోర్టు ఆదేశాలతో డిజిటల్ మాఫియాకు చెక్

సినిమా విడుదలైన తొలి గంటల్లోనే కావాలని దుష్ప్రచారం చేస్తూ, వందల కోట్ల పెట్టుబడిని ప్రమాదంలో పడేస్తున్న అనైతిక శక్తులపై చిత్ర యూనిట్ న్యాయపోరాటం చేసింది. ఈ మేరకు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో రివ్యూలు, రేటింగ్‌లను చట్టబద్ధంగా నియంత్రించాలని, కేవలం అసలైన ప్రేక్షకుల అభిప్రాయాలకు మాత్రమే ప్రాధాన్యత ఉండేలా చూడాలని ఆదేశించింది. తద్వారా బాట్‌ల ద్వారా సృష్టించే ఆర్టిఫీషియల్ నెగటివిటీకి బ్రేక్ పడనుంది. ఈ పోరాటంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏకంకాగా.. బ్లాక్‌బిగ్, ఐప్లెక్స్ సంస్థలు భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్‌తో కలిసి ఈ దిశగా ముందు అడుగు వేశాయి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ మార్పుకు పూర్తి మద్దతు ప్రకటించాయి. వేలమంది కార్మికుల శ్రమను, నిర్మాతల భారీ పెట్టుబడిని కాపాడటమే ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం అని వారు స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 157వ చిత్రంగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో, చిరంజీవి-వెంకటేష్ వంటి అరుదైన కాంబినేషన్ కావడంతో ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.





# ఉత్కంఠ పోరులో కివీస్‌కు షాక్..



సిక్సర్‌తో భారత్‌ను గెలిపించిన రాహుల్..!

ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా.. కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49)ను బౌల్డ్ అయ్యాక.. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. కాలి గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్వదేశంలో ఇటీవలే దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ గెలుపొందిన భారత జట్టు మరో సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. ఆదివారం వడోదరలో న్యూజిలాండ్‌పై కాస్త కష్టంగానే గెలుపొందింది. భారీ స్కోర్ దిశగా దూసుకెళ్లిన న్యూజిలాండ్‌ను 300లకే కట్టడి చేసిన భారత్‌కు ఓపెనర్ రోహిత్ శర్మ(26)తన స్టయిల్లో శుభారంభమిచ్చాడు. పవర్ ప్లే తర్వాత గేర్ మార్చాలనుకున్న అతడిని కైలీ జేమసన్ వెనక్కి పంపాడు. ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56) ఆచితూచి ఆడగా.. విరాట్ కోహ్లీ(93) ఫోర్ల మీద ఫోర్లు కొడుతూ స్కోర్‌బోర్డును ఉరికించాడు.

# అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ మరో ఘనత.. మూడో ఆటగాడిగా రికార్డు..!

ప్రపంచంలోని అగ్రశ్రేణి బ్యాటర్లలో విరాట్ కోహ్లీ ఒకడైన అంతర్జాతీయ క్రికెట్‌లో మరో ఘనత సాధించాడు. ఈమధ్య వన్డేల్లో వరుస సెంచరీలతో రికార్డులు నెలకొల్పిన విరాట్.. ఈసారి 28 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. వడోదరలో న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో 26 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద విరాట్ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా ఈ అరుదైన క్లబ్‌లో చేరిన మూడో ఆటగాడిగా అవతరించాడు కోహ్లీ. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రికార్డుల పర్వం కొనసాగుతోంది. ఈమధ్యే స్వదేశంలో దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు శతకాలతో వన్డేల్లో తనకు తానే సాటి అని నిరూపించిన అతడు.. 28వేల పరుగులు సాధించాడు. అతడికంటే ముందు భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ (ఖుఎష్ట్రఅఅ



ంవఅంబశ్రీఖ్రుతీ), కుమార సంగక్కర(శ్రీలంక దిగ్గజం) మాత్రమే 28వేల పరుగులు పూర్తి చేసుకున్నారు.

# డబ్ల్యూపీఎల్‌లో ఢిల్లీ పేసర్ హ్యాట్రిక్..

**నాలుగో బౌలర్‌గా రికార్డు..!**



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ నందని శర్మ హ్యాట్రిక్ నమోదు చేసింది. గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 20వ ఓవర్లో వరుసగా మూడు వికెట్లు తీసి చరిత్రకెక్కింది. నాలుగో బంతికి కనికా ఆహుజాను వికెట్ కీపర్ లీ స్టంపౌట్ చేసింది. ఐదో బంతికి రాజేశ్వరీ గైక్వాడ్‌ను నందని బౌల్డ్ చేసింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రేణుకా సింగ్‌ను బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేసుకుంది. మొత్తంగా ఈ లీగ్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన నాలుగో బౌలర్‌గా నందని అవతరించింది.

డబ్ల్యూపీఎల్‌లో నందని కంటే ముందు ఇసీ వాంగ్(ముంబై ఇండియన్స్), దీప్తి శర్మ(యూపీ వారియర్స్), గ్రేస్ హ్యారిస్(యూపీ వారియర్స్)లు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టారు. ఆరంభ సీజన్‌లో యూపీ వారియర్స్‌పై వాంగ్ వరుసగా మూడు వికెట్లు తీసింది. కిరన్ నవ్‌గరే, సిమ్రాన్ షేక్, సోఫీ ఎకిల్‌స్టోన్‌లను ఔట్ చేసింది.